Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, అక్టోబరు 7, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'.. తొలి జాబితా ప్రకటించిన కేజ్రీవాల్



పట్నా: బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూ్రూ%) సోమవారం నాడు బీహార్ ఎన్నికల్లో పోటీచేసే 11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీహార్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు 'ఆప్' గత జూలైలో ప్రకటించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ, బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. 'ఆప్' సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా బీహార్ ఎన్నికల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ధృవీకరించారు.

# హైకోర్టులోనే తేల్చుకోండి

### బీసీలకు 42% రిజర్వేషన్లపై తొలుత అక్కడే తేల్చుకోండి

### సరైన న్యాయ ప్రక్రియను పాటించాల్సిందేనన్న సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టును కాదని నేరుగా తమ వద్దకు రావడాన్ని తప్పుబట్టింది. సరైన న్యాయ ప్రక్రియను పాటించాల్సిందేనంటూ, ముందు హైకోర్టుకు వెళ్లమని సూచించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించింది.

**ఇక్కడికి ఎందుకొచ్చారో చెప్పండి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన జీవోపై వంగా గోపాల్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలి సిందే. కాగా ఈ అంశంపై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరారు. అయితే సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుండటంతో అత్యవసరంగా విచారించాలని అభ్యర్థించారు. ఆయన కేసు వివరాల్లోకి వెళ్ళకముందే, జస్టిస్ విక్రమ్‌నాథ్ ఆయన్ను అడ్డుకున్నారు. 'ముందు మీరు ఆర్టికల్ 32 కింద ఇక్కడికి ఎందుకు వచ్చారో చెప్పండి?'అని సూటిగా ప్రశ్నించారు. అయినప్పటికీ ఆయన ధర్మాసనాన్ని ఒప్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. తమ క్లయింట్‌ను ఇబ్బంది పెట్టేందుకే తెలంగాణ ప్రభుత్వం పని దినాల్లో చివరి రోజైన శుక్రవారం నాడు కీలకమైన సర్క్యులర్ జారీ చేసిందంటూ వాదించారు. తాము అత్యవసర విచారణ కోసం సాయంత్రం 6 గంటలకు హైకోర్టు న్యాయమూర్తి నివాసానికి కూడా వెళ్లా మని, కానీ అక్కడ ఉపశమనం లభించలేదని నివేదించారు. ఇక 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, ఇప్పుడు కోర్టు జోక్యం చేసుకోకపోతే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. దీంతో జస్టిస్ విక్రమ్‌నాథ్ జోక్యం చేసుకున్నారు.

**తొలుత ఆ అడ్డంకిని దాటండి**

'ముందు మీరు ఆ అడ్డంకిని దాటండి, ఆ తర్వాతే కేసు యోగ్యతపై (మెరిట్స్) మేము వాదనలు వింటాం'అని

(మిగతా 2వ పేజీలో)

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సై

### అభ్యర్థిని ప్రకటించి ముందంజలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ

### త్వరలోనే తమ అభ్యర్థులను ప్రకటించేందుకు కాంగ్రెస్, బీజేపీ కసరత్తు

### ఎంఐఎం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి







హైదరాబాద్: రాష్ట్రంలో మరో రసవత్తర రాజకీయ పోరుకు తెరలేచింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో అన్ని ప్రధాన రాజకీయ పక్షాలు దీనిపై దృష్టి కేంద్రీకరించాయి. ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండేందుకే ఎక్కువ అవకాశం ఉంది. సిట్టింగ్ పార్టీ బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ బరిలో ఉండే అవకాశాలున్నాయి. అయితే అభ్యర్థుల ఎంపిక, ఎంఐఎం తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ లెక్కలు మారతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కంటోన్మెంట్‌ను కైవసం చేసుకున్నట్టే..**

అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. హైదరాబాద్‌లో పార్టీ బలహీనపడిందనే అంచనాల మధ్య అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికను గెలుచుకున్న ఆ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ గెలుపే మంత్రంగా ముందుకెళ్లనుంది. ఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌లు దీనిపై ఇప్పటికే ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మంత్రులు

(మిగతా 2వ పేజీలో)



# రెండు దశల్లో బిహార్ ఎన్నికలు

### అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నవంబర్ 6న మొదటి దశ, 11న రెండో దశ పోలింగ్**

**నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు.. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా శుద్ధీకరణ**

**69 లక్షల పేర్లు తొలగించాం .. అన్ని ఎన్నికలకు తల్లిలాంటివి బిహార్ ఎన్నికలు**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

# సీజేఐపై దాడికి లాయర్ యత్నం

### కోర్టు గదిలో కేసులపై విచారణ జరుగుతుండగా ఘటన


### అప్రమత్తమై మధ్యలోనే అడ్డుకున్న భద్రతా సిబ్బంది

### దాడులు తనపై ఎలాంటి ప్రభావం చూపబోవన్న జస్టిస్ గవాయ్



న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సుప్రీంకోర్టులో సోమవారం ఉదయం 11.35 గంటలకు ఓ కేసుపై విచారణ జరుగుతుండగానే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై ఓ న్యాయవాది బూటు విసిరేందుకు ప్రయత్నించడం తీవ్ర కలకలం సృష్టించింది. కోర్టుగదిలో విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై అడ్డుకోవడంతో ఆ బూటు జస్టిస్ గవాయ్‌ని తాకలేదు. సీజేఐపై దాడికి ప్రయత్నించిన లాయర్‌ను ఢిల్లీ మయూర్ విహార్‌కు చెందిన రాకేశ్ కిశోర్(71)గా గుర్తించారు. అతడిని కోర్టు గది నుంచి బలవంతంగా బయటకు తరలించారు. సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించబోనంటూ

(మిగతా 2వ పేజీలో)



### రాష్ట్రంలో ఫార్మా దిగ్గజం

# ఎల్ లిల్లీ భారీ పెట్టుబడి

**హైదరాబాద్‌లో మాన్యుఫాక్చరింగ్ హబ్**

**సీఎం రేవంత్‌తో భేటీ అనంతరం ఎల్ లిల్లీ ప్రకటన**

**దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఏర్పాటు**

**తయారీ కర్మాగారం, నాణ్యత కేంద్రం ద్వారా యువతకు ఉద్యోగాలు**

**డయాబెటిస్, కేన్సర్, ఒబెసిటీ, అల్జీమర్స్, ఇమ్యూన్ వ్యాధులకు కొత్త ఔషధాలు, కొత్త ఆవిష్కరణలు**

**ఆగస్టు 4న హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ జీసీసీని ప్రారంభించిన సీఎం**

**సంస్థ తాజా ప్రకటనతో గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ**

హైదరాబాద్: ఫార్మా రంగంలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీ ఎల్ లిల్లీ తెలంగాణలో భారీ పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో తమ మాన్యుఫాక్చరింగ్ హబ్ (తయారీ కర్మాగారం)ను నెలకొల్పుతున్నట్లు వెల్లడించింది. దీని కోసం సుమారు రూ.9 వేల కోట్లు (ఒక బిలియన్ డాలర్లు) వెచ్చించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఎల్ లిల్లీ కంపెనీ ప్రతినిధులు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎల్ లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీ అనంతరం తమ విస్తరణ ప్రణాళికలు, రాష్ట్రంలో భారీ పెట్టుబడులపై ఎల్ లిల్లీ కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ

(మిగతా 2వ పేజీలో)



### సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

## మల్లన్న సాగర్ కాళేశ్వరంలో భాగం..కేసీఆర్ చెమటచుక్క

**ఓ దిక్కు కాళేశ్వరం ప్రాజెక్టు కూలిదంటున్నవ్.. మల్లన్నసాగర్ నుంచి నగరానికి నీళ్లిస్తనంటున్నవ్**

**ఎవరి చెవుల్లో పూలు పెడుతున్నవ్ రేవంత్‌రెడ్డీ?.. బీసీలకు న్యాయం చేసింది కేసీఆర్ ఒక్కరే**

**సంగమేశ్వర, బసవేశ్వర కోసం పాదయాత్ర.. వట్‌పల్లి ఆలయ్‌బలయ్‌లో మాజీ మంత్రి హరీశ్**

సంగారెడ్డి అక్టోబర్ 6 : 'రేవంత్‌రెడ్డీ.. మల్లన్నసాగర్ ప్రాజెక్టును మీ తాత కట్టిండా? మీ అయ్య కట్టిండా? మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగం.. కాళేశ్వరం కేసీఆర్ చెమట చుక్కల్లోంచి వచ్చిన ప్రాజెక్టు.. అలాంటి ప్రాజెక్టు కూలిందని దుష్ప్రచారం చేస్తూనే మల్లన్నసాగర్ నుంచి రూ.8 వేల కోట్లతో హైదరాబాద్‌కు నీళ్లు తీసుకుపోతాననంటవా? ఎవరి చెవుల్లో పూలు పెడదామనుకుంటున్నవ్? నువ్వు ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినా ప్రజలు నమ్మరు' అంటూ

(మిగతా 2వ పేజీలో)



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సై

గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నేతలు రంగంలోకి దిగి పని మొదలు పెట్టారు. బీసీ అభ్యర్థిని నిలబెట్టాలనే ఆలోచనతో పార్టీ నేతలు నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, అంజన్ యాదవ్‌ల పేర్లను పరిశీలిస్తోంది. అయి తే ఏఐసీసీకి పంపిన జాబితాలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేరు ఉండటం గమనార్హం.

**రేసులో 'కారు'జోరు**

నియోజకవర్గంలో ఉన్న పార్టీ సంస్థాగత బలంతో పాటు, మాగంటి గోపీనాథ్ కుటు ంబంపై ఉన్న సానుభూతి, ప్రభుత్వంపై ఉన్న ఎంతో కొంత వ్యతిరేకత సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేలా చేస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీతను అభ్యర్థిగా ఇప్పటికే ఖరారు చేయడం ద్వారా మిగిలిన పక్షాల కంటే ముందంజలో ఉంది. పార్టీ సీనియర్ నేతలతో పలు దఫాలుగా భేటీ అయిన కేసీఆర్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. తాజాగా షెడ్యూలు వెలువడిన నేపథ్యంలో మంగళవారం ఎర్రవల్లి నివాసంలో కీలక భేటీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. కాగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుమారు నెల రోజుల నుంచే పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసే పనిలో ఉన్నా రు. ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసే ందుకు ఆరు డివిజన్లకు పార్టీ ఇన్‌చార్జిలను ఇప్పటికే నియమించారు.

**హైదరాబాద్‌లో సత్తా చాటేందుకు..**

జీహెచ్ఎంసీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో హైదరాబాద్‌లో సత్తా చాటేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, హిందూత్వ ఎజెండాతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, బీఆర్ఎస్ బలహీనతలను ఆసరాగా చేసుకుని జూబ్లీహిల్స్‌పై కాషాయ జెండా ఎగురవేయాలని కమలనాథులు ఆశపడుతున్నారు. ఈ పార్టీ




టికెట్ కోసం గత ఎన్నికల్లో పోటీ చేసిన లంకెల దీపక్‌రెడ్డితో పాటు, అట్లూరి రామకృష్ణ, జూటూరి కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, బండా రు విజయలక్ష్మీ, సినీనటి జయసుధ, ఆకుల విజయ పోటీ పడుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిటీ సమావేశమై అభ్యర్థిని ప్రకటించనున్నట్టు సమాచారం. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో జూబ్లీహిల్స్ ఉండడంతో ఈ ఎన్నిక ఆయనకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఎంఐఎం కార్యాచరణపై మాత్రం ఇంతవరకు స్పష్టత రావడం లేదు. గత ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమైన మజ్లిస్ ఈసారి ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇక సీపీఐ, సీపీఎం, జనసమితిలు అధికార కాంగ్రెస్ వైపే నిలబడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# సీజేఐపై దాడికి లాయర్ యత్నం

రాకేశ్ కిశోర్ నినాదాలు చేయడం గమనార్హం. త నపై జరిగిన దాడి యత్నంపై జస్టిస్ గవాయ్ స్పందించారు. ఇలాంటి ఘటనలు తనపై ఏమా త్రం ప్రభావం చూపబోవని తేల్చిచెప్పారు. దాడులకు భయపడే ప్రసక్తే లేదంటూ పరోక్షంగా స్పష్టంచేశా రు. దాడి యత్నం తర్వాత కూడా కేసుల విచారణ ను ఆయన యథాతథంగా కొనసాగించడం విశేషం సుప్రీంకోర్టులో జస్టిస్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం వేర్వేరు కేసుపై విచారణ నిర్వహిస్తుండగా, అక్కడే ఉన్న లాయర్ రాకేశ్ కిశోర్ వారిద్దరూ కూర్చున్న వేదిక వద్దకు దూసుకొచ్చాడు. తన కాలికున్న బూటు తీసి న్యాయమూర్తులపైకి విసిరేందుకు ప్రయత్నించాడు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది మధ్యలోనే అడ్డుకుని బయటకు లాక్కెళ్లారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.



**విష్ణు దేవుడి విగ్రహంపై వ్యాఖ్యల వివాదం**

మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఉన్న విష్ణు దేవుడి విగ్రహంపై దాఖలైన పి టిషన్ విషయంలో చేసిన వ్యాఖ్యలే జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నానికి కారణం కావొచ్చని న్యాయవాద వర్గాలు భావిస్తున్నాయి. ఖజురహోలోని జవెరీ టెంపుల్‌ను మళ్లీ నిర్మించి, ఏడు అడుగుల విష్ణు దేవుడి విగ్రహాన్ని నెలకొల్పేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ జస్టిస్ గవాయ్ తిరస్కరించారు. 'మీరు ఏం కోరుకుంటున్నారో వెళ్లి ఆ దేవుడినే అడగండి. విష్ణు దేవుడికి మీరు నిజమైన భక్తులైతే అక్కడికే వెళ్లి ప్రార్థించండి. కొంతసేపు ధ్యానం కూడా చేయండి" అని పిటిషనర్‌కు సూచించారు. ఈ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వచ్చాయి.

**లాయర్‌పై సస్పెన్షన్ వేటు**

సాక్షాత్తూ సీజేఐపైనే బూటు విసిరేందుకు ప్రయత్నించిన లాయర్ రాకేశ్ కిశోర్‌పై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) తక్షణమే చర్యలు తీసుకుంది. అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించింది. లెసెన్స్‌ను రద్దు చేసింది.

**సుప్రీంకోర్టులో షాకింగ్ ఘటన..!.. రాజ్యాంగంపై దాడి: సోనియా**

జస్టిస్ గవాయ్‌పై బూటుతో దాడిచేసేందుకు ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ సీని యర్ నేత సోనియా గాంధీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన సిగ్గుచేటు, మతిలేని చర్య అని పేర్కొన్నారు. ఇది మన రాజ్యాంగంపై, న్యాయ వ్యవస్థపై దాడేనని వ్యాఖ్యానించారు. విద్వేషం, ఉన్మాదం మన సమాజం చుట్టూ ఆవరించుకొని ఉన్నాయని చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ మేరకు సోని యా ఒక ప్రకటన విడుదల చేశారు.

**జస్టిస్ గవాయ్‌కి ప్రధాని మోదీ ఫోన్**

న్యూఢిల్లీ: జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పైకి లాయర్ బూటు విసిరేందుకు ప్రయత్నించడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రతి ఒక్క భారతీయుడిని ఆగ్రహానికి గురి చేసిందని పేర్కొన్నారు. మన సమాజంలో ఇలాంటి అనుచిత ధోరణులకు స్థానం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు మోదీ సోమవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడానని పేర్కొన్నారు. లాయర్ చర్య పట్ల పూర్తి సంయమనం పాటించినందుకు జస్టిస్ గవాయ్‌ని ప్రశంసించానని వెల్లడించారు. న్యాయ వ్యవస్థ విలువలను, రాజ్యాంగ స్ఫూ ర్తిని బలోపేతం చేయడానికి ఆయన కట్టుబడి ఉన్నట్లు దీన్నిబట్టి స్పష్టమవుతోందని ప్రధాని ఉద్ఘాటించారు.

# రెండు దశల్లో బిహార్ ఎన్నికలు

## అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నవంబర్ 6న మొదటి దశ, 11న రెండో దశ పోలింగ్**

**నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు.. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా శుద్ధీకరణ**

**69 లక్షల పేర్లు తొలగించాం .. అన్ని ఎన్నికలకు తల్లిలాంటివి బిహార్ ఎన్నికలు**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**



న్యూఢిల్లీ: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల రణరంగానికి తెరలేచింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. కేంద్రం ఎన్నికల సంఘం సోమవారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్న ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొత్తం 243 స్థానాలకు గాను.. మొదటి దశలో నవంబర్ 6న 121 స్థానాలకు, రెండో దశలో నవంబర్ 11న 122 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వివరించారు. నవంబర్ 16 నాటికి మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనలో బిహార్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) తక్షణమే అమల్లోకి వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ మొదటి దశ పోలింగ్‌కు అక్టోబర్ 17న, రెండో దశ పోలింగ్‌కు అక్టోబర్ 20న ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో 7.43 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. ఎస్ఐఆర్‌ను ఓటర్ల జాబితా శుద్ధీకరణగా జ్ఞానేశ్ కుమార్ అభివర్ణించారు. ఈ ప్రక్రియ ద్వారా దాదాపు 69 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. అయితే, భారత పౌరసత్వం లేనికారణంగా ఎన్ని పేర్లు తొలగించారో ఆయన బయటపెట్టలేదు. మరణాలు, పౌరసత్వం లేకపోవడం, ఇతర రాష్ట్రాలకు శాశ్వతంగా వలస వెళ్లడం వంటి కారణాలతో పేర్లు తొలగించినట్లు స్పష్టంచేశారు.

**8 అసెంబ్లీ స్థానాలకు వచ్చేనెల 11న ఉప ఎన్నికలు**

తెలంగాణ, రాజస్తాన్, పంజాబ్, జార?ండ్, ఒడిశా, మిజోరం తదితర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నట్లు తెలిపింది.

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ**

బిహార్ ఎన్నికలు అన్ని ఎన్నికలకు తల్లిలాంటివని జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికల్లో 17 సంస్కరణలు చేపడుతున్నామని, దేశవ్యాప్తంగా వీటిని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. దేశ ఎన్నికల చరిత్రలో బిహార్ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరిగిన ఎన్నికల్లో ఒకటిగా రికార్డుకెక్కబోతున్నాయని చెప్పారు. ఓటర్ల జాబితా శుద్ధీకరణ విషయంలో మొత్తం దేశానికి బిహార్ ఒక మార్గం చూపిందని అన్నారు. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు.. బిహార్‌లో ఈవీఎంల చివరి రెండు రౌండ్ల కౌంటింగ్ కంటే ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేస్తామని వివరించారు.

మహిళలు ఓటు వేసే సమయంలో బురా? లేదా తలపై ముసుగు ధరించవచ్చా? అని ప్రశ్నించగా, ఓటర్ల గుర్తింపును నిర్ధారించే విషయంలో మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేస్తామని జ్ఞానేశ్ కుమార్ బదులిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల్లో ఉంటారని, మహిళా ఓటర్ల గుర్తింపును వారు తనిఖీ చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో 250 పోలింగ్ బూత్‌ల పరిధిలో పోలీసులు గుర్రాలపై పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలియజేశారు. 197 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది పడవలపై అక్కడికి చేరుకుంటారని చెప్పారు. ఎన్నికలకు సిద్ధం కావడం దగ్గర్నుంచి, ఓట్ల లెక్కింపు దాకా.. మొత్తం 17 సంస్కరణలు చేపట్టబోతున్నామని మరోసారి స్పష్టంచేశారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల్లోనూ వీటిని అమలు చేస్తామన్నారు.

**తొలిసారిగా 'ఈసీఐ నెట్'**

ఎన్నికల్లో పారదర్శకతను మరింత పెంచడానికి ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మొట్టమొదటిసారిగా బిహార్ ఎన్నికల్లో 'ఈసీఐ నెట్'ను ప్రవేశపెడుతోంది. ఎన్నికల సంఘానికి సంబంధించిన 40కిపైగా యాప్‌లను ఒకే వేదికపైకి తీసుకొస్తూ ఈసీఐ నెట్‌ను రూపొందించారు. ఇదొక డిజిటల్ ప్లాట్‌ఫామ్. ఇది 'మదర్ ఆఫ్ ఆల్ యాప్స్' అని చెబుతున్నారు. బూత్ లెవెల్ అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ అధికారులు సహా ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది దీన్ని వినియోగించుకుంటారు. ఓటర్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, రిపోర్టింగ్ తదితర పనులు దీనిద్వారా నిర్వహిస్తారు. ఫలితంగా వారిమధ్య సమన్వయం పెరుగుతుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది. మొత్తానికి ఎన్నికల నిర్వహణ సులభంగా మారుతుంది. ఓటర్లు కూడా ఈ వేదికను వాడుకోవచ్చు. పోలింగ్ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే యాప్ ద్వారానే ఫిర్యాదు చేయొచ్చు. కౌంటింగ్ స్టేటస్ తెలుసుకోవచ్చు. తొలుత బిహార్‌లో.. అనంతరం దేశమంతటా ఈసీఐ నెట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## హైకోర్టులోనే తేల్చుకోండి

న్యాయమూర్తి తేల్చి చెప్పారు. హైకోర్టులో అనుకూలమైన ఉత్తర్వులు రానంత మాత్రాన, సుప్రీంకోర్టును ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని చూడటాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. న్యాయవాదిని ఉద్దేశించి.. 'మీ క్లయింట్లకు మీరు సరైన సలహా ఇచ్చి ఉండాల్సింది..'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ వ్యాఖ్యానించారు. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టును ఆశ్రయి ంచేందుకు స్వేచ్ఛ ఇచ్చారు. ఈ పరిణామంతో తెలంగాణ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు సిద్ధమైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి ఆ అవసరం లేకుండా పోయింది. కాగా సుప్రీం నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలికంగా ఊరట లభించినట్టయ్యింది. సుప్రీంకోర్టులో పిటిషన్ నేపథ్యంలో సోమవారం ఏం జరుగుతుందో, కోర్టు ఏం చెబుతుందో, స్థానిక ఎన్నికలు జరుగుతాయో లేదో అనే ఉత్కంఠ నెలకొంది. సర్వోన్నత న్యాయస్థానం పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించడంతో ఇక ఈ నెల 8వ తేదీన హైకోర్టులో జరిగే విచారణ, తీర్పు కీలకంగా మారనుంది.

## రాష్ట్రంలో ఫార్మా దిగ్గజం ఎల్ లిల్లీ భారీ పెట్టుబడి

యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్చరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమని ఎల్ లిల్లీ కంపెనీ ప్రకటించింది. 'సంస్థ హైదరాబాద్ నుంచి దేశంలో ఉన్న ఎల్ లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ నెట్‌వర్క్‌కు సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందిస్తుంది. కొత్త హబ్ ఏర్పాటుతో తెలంగాణతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. త్వరలో కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపడతాం..' అని తెలిపింది. 'అమెరికాకు చెందిన ఎల్ లిల్లీ 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన సేవలను అందిస్తోంది. ఈ క్రమంలో మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెడుతుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, అల్జీమర్స్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. భారత్‌లో ఇప్పటికే గురుగ్రామ్, బెంగళూరులో ఎల్ లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి..' అని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. జీనోమ్ వ్యాలీలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. 'హైదరాబాద్‌లో ఆగస్టు 4న ఎల్ లిల్లీ తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావటం తెలంగాణకు గర్వ కారణం. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుంది. హైదరాబాద్ ఇప్పటికే ఫార్మా హబ్‌గా పేరొందింది. ఎల్ లిల్లీ పెట్టుబడితో ఇప్పుడు ప్రపంచం దృష్టిని కూడా ఆకర్షిస్తుంది. 1961లో ఐడీపీఎల్ స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారింది. ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. కోవిడ్ వ్యాక్సిన్లు ఇక్కడే తయారయ్యాయి..' అని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో ఎల్ లిల్లీ పెట్టుబడులు తెలంగాణలో పరిశ్రమల విస్తరణ తీరును ప్రతిబింబిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట దక్కింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామం. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం. ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లు రిజర్వేషన్ల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఎనిమిదో తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాము. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలి' అని కోరారు. మరోవైపు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..'ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం' అని చెప్పుకొచ్చారు.

## మల్లన్న సాగర్

## కాళేశ్వరంలో భాగం..కేసీఆర్ చెమటచుక్క

మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పోయి.. మళ్లీ కేసీఆర్ రావాలని తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని చెప్పారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో జరిగిన ఆలయ్‌బలయ్ కార్యక్రమంలో హరీశ్ మాట్లాడారు. ఆరు గ్యారెంటీలతో గారడీ చేసి అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను అడుగడుగునా మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.1.50 లక్షల కోట్లతో ఫ్యూచర్‌సిటీ, రూ.5 వేల కోట్లతో రోడ్డు, లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ, రూ.8 వేల కోట్లతో మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెస్తానని చెప్తున్న రేవంత్‌రెడ్డి.. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం రోడ్లు ఎందుకు వేయటం లేదని ప్రశ్నించారు. కమీషన్లు వచ్చే పనులనే చేస్తున్న రేవంత్‌రెడ్డి, ప్రజలకు పనికొచ్చే పనులను మాత్రం చేయడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతులు, మహిళలు, మైనార్టీలు నిలదీయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, రాష్ట్రంలోని అన్ని జడ్పీ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని స్పష్టంచేశారు. సర్వేలు కూడా ఇదే విషయం చెప్తున్నాయని వెల్లడించారు. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఊగిసలాట కొనసాగుతున్నదని చెప్పారు. రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అవకాశమే కనిపించటం లేదని తెలిపారు. బీసీలకు అన్ని విధాలా న్యాయం చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. గీతకార్మికులకు వైన్ షాపుల్లో రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. వైన్‌షాపుల్లో గీతకార్మికులకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి మోసం చేశాడని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వాన్ని గీతకార్మికులు నిలదీస్తే ఊల్టా కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వడ్లకు మద్దతు ధర విషయంలో బీజేపీ అన్యాయం చేస్తున్నదని, కేవలం ఉత్తర భారదేశం కోసమే ఆ పార్టీ పనిచేస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలకు పేగు బంధం ఉంటుందని, కేసీఆర్ ఒక్కరే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టంచేశారు. తెలంగాణలోని అన్నివర్గాల ప్రజల కోసం కేసీఆర్ ఆలోచిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఢిల్లీకి మూటలు మోయడంపైనే దృష్టిపెట్టారని ఎద్దేవాచేశారు. పోలీసులు బెదిరించినా.. అక్రమంగా కేసులు బనాయించినా వారి పేర్లు పింక్ బుక్కులో రాసిపెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వారి సంగతి చెప్తామని హెచ్చరించారు. 'ఇప్పుడు ఎవర్ని కదిలించినా ఒక్కటే చెప్తున్నరు.. అది రేవంత్‌రెడ్డికి అర్థమైందో? లేదో? తెల్వది. ఎవరిని కదిపినా కేసీఆరే కావాలంటున్నరు. తెలంగాణ పార్టీ ఉంటేనే మంచిదంటున్నారు' అని వివరించారు.



## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వివేక్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

బాగ్ లింగంపల్లి: అక్టోబర్ 06బీ( వాయిస్ టూ డే): మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ రాజకీయాల్లో శ్రమశీలి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నాయకునిగా ప్రసిద్ధి చెందారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే నిబద్ధత ఆయనలో ఎల్లప్పుడూ కనిపిస్తుంది. అభివృద్ధి పట్ల దృఢమైన కట్టుబాటు, సామాజిక సేవలో నిరంతర ప్రయత్నం ఆయన ప్రత్యేకత.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా బాగ్లింగంపల్లిలో బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు వివేక్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, టిఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, ఎంఎన్ శ్రీనివాస్, శంకర్, బబ్లు, రాజు, శంకర్, దామోదర్ రెడ్డి, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివేకా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి యత్నం

**లాయర్ కిషోర్ ని తక్షణమే శాశ్వతంగా సస్పెండ్ చేయాలి..**
**బిహెచ్ఇఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్**



శేరిలింగంపల్లి, అక్టోబర్ 6(వాయిస్ టుడే): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక పక్క విచారణ జరుగుతుండగా చెప్పు విసరడం అనేది అత్యంత బాధాకరమైన సంఘటన అని, లాయర్ కిషోర్ ని తక్షణమే తన వృత్తి నుంచి శాశ్వతంగా సస్పెండ్ చేసి యావ జీవకారాగార శిక్ష విధించాల్సిన అవసరం ఉందని బిహెచ్ఇఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ డిమాండ్ చేశారు. భారతదేశ అత్యున్నత న్యాయ వ్యవస్థను నడిపే అధిపతి చీఫ్ జస్టిస్ మాత్రమే, అలాంటి అత్యున్నత విలువ కలిగిన వ్యక్తి పైన నేడు ఒక న్యాయవాది అందరూ చూస్తుండగా చెప్పు విసరడం అనేది సహించరాని నేరం గా అభివర్ణించారు. ఈ ఘటనపైన తక్షణమే సుప్రీంకోర్టు స్పందించకపోతే, రాష్ట్రపతి సుమోటాగా కేసు తీసుకొని తక్షణమే అతనిపైన కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సురేందర్ కోరారు. అలా చేయని పక్షంలో రాబోవు రోజుల్లో న్యాయవాదులు ఎవరైనా చీఫ్ జస్టిస్ పైన చెప్పు విసరడమే కాకుండా చెప్పుతో కొట్టే ప్రమాదం కూడా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో కులం మతం ప్రాంతం ఏమి చూడకుండా తక్షణమే అతనిపై కఠిన చర్యలు తీసుకొని న్యాయ వ్యవస్థ విలువలను కాపాడాలని సురేందర్ డిమాండ్ చేశారు.



## నిమజ్జనానికి ట్యాంక్ బండ్కు తరలిన దుర్గాదేవి విగ్రహం

నాచారం (వాయిస్ టుడే): దేవి శరన్నవరాత్రి వేడుల్లో భాగంగా తార్నాక చింతల్లో అంబేద్కర్ కమ్యునిటీ హాల్ వద్ద యువసేనా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారు గత తొమ్మిది రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్నారు. దసరా అనంతరం దుర్గాదేవిని నిమజ్జనం చేసేంధుకు గత ఆదివారం రాత్రి దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు ట్యాంక్ బండ్కు తరలించారు. అంతకంటే ముందుగా పెద్ద ఎత్తున బాజా భజంత్రీలతో కళాకారుల నృత్యాలతో, విద్యుత్ లైట్ల వెలుగుల్లో దుర్గాదేవిని తార్నాక ప్రాంతంలో ఊరేగించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చింతల్ కిట్టు మాట్లాడుతూ దుర్గాదేవి కటాక్షం ప్రజలందరికి ఉండాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువసేనా యూత్ అసోసియేషన్ శ్యామ్, బాలు, ప్రసాద్, రాహుల్ భాస్కర్, చింతల్ నరేష్, శ్రీనివాస్, సంతోష్ తదితరులున్నారు. ‘



## మంచికంటి సంతోష్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్ర నగర్ 6 అక్టోబర్( వాయిస్ టుడే) మణికొండ నివాసి మంచికంటి సంతోష్ కుమార్ జన్మదిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.తో సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. సంతోష్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నర్స్ కి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు , సీనియర్ నాయకులు బషీర్ , నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ఏర్పుల కుమార్ నాయకులు , శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు..

## స్మశానవటిక అభివృద్ధి కొరకు 48 లక్షల నిధులతో పనులను ప్రారంభించిన ఖైరతాబాద్ ఎమ్మెల్లే దానం నాగేందర్




హైదరాబాద్ 6 అక్టోబర్ (వాయిస్ టుడే) పంజాగుట్ట లో ఉన్న స్మశానవటిక అభివృద్ధి కొరకు 48 లక్షల నిధులతో పనులను ప్రారంభించిన ఖైరతాబాద్ ఎమ్మెల్లే దానం నాగేందర్.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ చైర్మెన్ ఎమ్.. రియాజ్.. స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు..మొహమ్మస్ మజీద్.. నవీద్..ఖాళీల్.. జునెద్..నాగరాజ్. ఫరూక్.. నసీర్.. మస్జీద్ కమిటీ మెంబెర్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్టోబర్ 7న జరుగు పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన ను జయప్రదం చేయండి



నాచారం (వాయిస్ టుడే):వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆక్టోబర్ 7న హైదరాబాద్ లో నిర్వహించే పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన ను జయప్రదం చేయాలనీ సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో పాలస్తినా సంఘీభావ కరపత్రం నాచారం చౌరస్తా లోని షాప్ టు షాప్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి .సత్య ప్రసాద్ మాట్లాడుతూ... ఆకాశం నుండి బాంబుల అగ్ని వర్షాన్ని కురిపిస్తూ, నరరక్త జీవనదిని చూస్తూ వికటాట్టహాసం చేస్తున్న వికృత విన్యాస నరహంతకులు బెంజిమోన్ నెతన్యాహూ, డోనాల్డ్ ట్రంప్ అని మండిపడ్డారు. 24 నెలల కాలంలో 65 వేల మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకొని, కనీస యుద్ధ విలువలను పాటించకుండా తమ నరమేథాన్ని సాగిస్తూనే ఉండడం దుర్మార్గమన్నారు. తక్షణమే పాలస్తీనా పై యుద్దాన్ని ఆపాలని వారు డిమాండ్ చేసారు. తీవ్రంగా నష్టపోయిన పాలస్తీనా లోని గాజా ప్రజలను ప్రపంచ దేశాలు ఆదుకోవాలని వారు కోరారు. అక్టోబర్ 7న హైదరాబాద్ నగరంలో వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యలో భారీ స్థాయిలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటించాలని నిర్ణయించామని, వి ఎస్ టీ నుండి ఇందిరా పార్క్ దాకా ప్రదర్శనను జరుగుతుందని, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఉప్పల మండల నాయకులు వి. రాజ్ కుమార్, కే. శ్రీకాంత్ మేడ్చల్ జిల్లా ఏఐవైఎఫ్ నాయకులు %ఎ%.శేఖర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు యశ్వంత్ -రజితలను ఆశీర్వదించారు.గుండ్లపల్లి రామారావు -నిర్మల దంపతుల కనిష్ఠ కుమారుడు యశ్వంత్ పెళ్లి ఖమ్మం జిల్లా సత్తుపల్లి వాస్తవ్యులు చిన్నంశెట్టి రవి-ప్రమోదిని దంపతుల జేష్ఠ కుమార్తె రజితతో గత నెల 27వతేదీన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా హైదరాబాద్ నార్సింగిలోని ఏఏస్ క్లాసిక్ కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకు ఎంపీ రవిచంద్ర,ప్రముఖ న్యాయవాదులు చెరుకూరి శేషగిరిరావు,బర్మా చక్రపాణి, వ్యాపారవేత్త బోరిగం విజయ్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు యశ్వంత్ -రజితలకు తమ ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు,వారి కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




## చిన్నారికి ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చిన్నారి రామ్ అతర్వ్ మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై తన ఆశీస్సులు అందజేశారు.శాసనమండలి సభ్యులు ఎల్.రమణ మనవడు రామ్ అతర్వ్ ఒకటవ పుట్టినరోజు వేడుకలు సికింద్రాబాద్ జేడీ కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి గొడిశెల రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి రామ్ అతర్వ్ కు తమ ఆశీస్సులు అందజేశారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు ప్రముఖులు సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ మీసాల చంద్రయ్య,సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క, సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి యాంజాల పద్మయ్య,రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్,సంఘం ప్రముఖులు ఎర్రా నాగేంద్రబాబు,ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు తదితరులు కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## రసాయన శాస్త్రంలో వెంకన్న గుజ్జకు పీహెచ్ డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వెంకన్న గుజ్జ డాక్టరేట్ కు అర్హత సాధించారు. సంభావ్య చికిత్సా ఏజెంట్లుగా నూతన ట్రయాజోలైల్టెట్రాజోల్, ట్రయాజోల్, ఆక్సాడియాజోల్ హెటెరోసైక్లిక్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధమైన స్క్రీనింగ్, ఇన్ సిలో అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ వెంకన్న పరిశోధన ఇండజోల్ ను కలిగి ఉన్న వినూత్న ట్రయాజోల్, టెట్రాజోల్ ఉత్పన్నాల సంశ్లేషణతో కూడుకుని, గణనీయమైన జీవసంబంధమైన కార్యకలాపాలను ప్రదర్శించినట్టు తెలియజేశారు. వాటిని ఔషధ రసాయన శాస్త్రంలో విలువైన స్కాఫోల్డ్ (పరంజా)లుగా చేసిందన్నారు. ఆయన అధ్యయనాలు క్వినోలోన్ ప్రత్యామ్నాయ ట్రయాజోల్ ఉత్పన్నాలు, నూతన ఆక్సాడియాజోల్-క్వినాజోలినోన్ అనలాగ్ లను కూడా అన్వేషించినట్టు తెలిపారు. వీటిలో కొన్ని ఎస్. న్యుమోనియాకు వ్యతిరేకంగా అద్భుతమైన యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాన్ని, శక్తివంతమైన టోపోయిసోమెరేస్-%××% నిరోధక కార్యకలాపాలను చూపించాయన్నారు. ప్రొలిఫెరేటివ్ వ్యతిరేక ఏజెంట్లుగా వాటి సామర్థ్యాన్ని చాటినట్టు తెలియజేశారు.

డాక్టర్ వెంకన్న సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవ ప్రపంచ ప్రభావంతో అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఈ మైలురాయి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.



## పాశమైలారం మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు

**రావణ దహనం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాశమైలారం గ్రామంలో పటాన్చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పల్లె వాతావరణం ఉట్టిపడేలా జరిగిన ఈ ఉత్సవాలకు భారీగా ప్రజలు తరలివచ్చిరు. ఈ సందర్భంగా పాలపిట్ట దర్శనం, రావణ దహనం కార్యక్రమాలను పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ప్రజలతో కలిసి దసరా ఉత్సవాలలో పాల్గొన్న ఆయన అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాశమైలారం గ్రామ పెద్దలు



ప్రజలు మహిళలు వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 7 అక్టోబరు 2025



## ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5 కే రుచికరమైన టిఫిన్, భోజనం

### గచ్చిబౌలిలో ఇందిరమ్మ కాంటీన్‌ను ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 6 (వాయిస్ టుడే): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాం నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లో 5.రూపాయలకే ఆల్పాహారం పథకం ను జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే, డీసి ప్రశాంతి, ఏ.ఎం.ఓ.హెచ్ శ్రీకాంత్ రెడ్డి గార్ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ క్యాంటీన్లలో నేటి తో రుచికరమైన టిఫిన్ కూడా అందుబాటులోకి రానుంది అని, పేదవాడు ఉదయం పూట అర్థ ఆకలి తో ఉండకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఆల్పాహారం పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరీ, వడ, ఉప్మా, పొంగల్ వంటి టిఫిన్లను ప్రజలకు అందించనున్నారని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని,ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఉదయం పూట ఆల్పాహారం , మధ్యాహ్నం భోజనం కేవలం 5 రూపాయలకే చక్కటి రుచికరమైన టిఫిన్ మరియు బోజనం అందిస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ చక్కటి అవకాశం ను చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులు, ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదలు ఆకలితో అలమటించొద్దనే ఏకైక ఉద్దేశంతో నగరంలో రాష్ట్ర ప్రభుత్వం మరి కొన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేశారని. రోజు భోజనాలను ఈ క్యాంటీన్ల ద్వారా పేదలు ఆకలి తీరుస్తాయి అని వీటిని సద్వినియోగ పర్చుకోవలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఈఈ శిరీష, నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, కార్యకర్తలు, కాలనీల వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి.. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):– వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో పల్లె దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా అటెండెన్స్ రిజిస్టర్ ను ఆయన పరిశీలించి,సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు..పల్లె దవాఖాన కి వైద్యం కోసం వచ్చిన వృద్ధులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏ వైద్యం కోసం ఆసుపత్రి కి వచ్చారని, మందులు ఇస్తున్నారా , దవాఖాన లో మీరు వచ్చినప్పుడు సిబ్బంది అందరు ఉన్నారా, వెంటనే చికిత్స అందించారా అని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పల్లె దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు బాగా పెరిగి ఉండటంతో వెంటనే చెట్లను తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్: అక్టోబర్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గం 4 వ వార్డ్ ఎల్ఐసి కాలనీలో 37 లక్షల రూపాయల రాష్ట్ర ప్రత్యేక నిధుల తో అభివృద్ధి పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్. 30 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ మరియు 7 లక్షల రూపాయలతో బోర్వెల్ పనులను కాలనీవాసులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మరియు ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని ఆయన సూచించారు. నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో అవసరం ఉన్న చోట్ల బోర్లను వేయిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కాలనీలలో ఫంక్షన్ హాల్ లను మరియు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు . ఏండ్ల నుండి పరిష్కారానికి నోచుకోని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేస్తున్నామని తెలియజేశారు కావున కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, సురేఖ వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ సాంబశివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# బీసీల 42% రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ): బీసీల 42% రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, యాదాద్రి భువనగిరి జిల్లా సబ్బండ బిసి కుల సంఘాల సమావేశం పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారంరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్ లో సబ్బండ బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం బీసీల జనాభా ప్రాతిపదికన ఇచ్చారని, ఎంత జనాభా ఉందో అంత రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆదేశం మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రిజర్వేషన్లు ఖరారు చేశారన్నారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రంలో నిర్వహించిన చట్టబద్ధతగా కుల గణన చేసి కుల గణాన ప్రకారం 56% ఉన్న బీసీలకు 42% రాజ్యాంగపరంగా విద్యా ఉద్యోగ రాజకీయలలో రిజర్వేషన్లను కల్పించాలని చిత్తశుద్ధితో చేస్తున్న కృషిని యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ కుల సంఘాల మందరం అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ 42 శాతం రిజర్వేషన్లను ఈనెల 8వ తేదీన జరిగే హైకోర్టులో తుది తీర్పులో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితం దక్కాలని ఆకాంక్షిస్తూ బీసీల నోటి బుక్కను అడ్డుకోవద్దని, అందరూ సహకరించాలని బిఆర్ఎస్ బిజెపి పార్టీలను వివిధ ఉన్నత వర్గాల ప్రజలను కోరుకుంటూ 42 శాతం రిజర్వేషన్లు జరిగే విధంగా అమలు అయ్యే విధంగా స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాటూరి బాలేశ్వర్ దాసరపు నరసింహ శాలివాహన సంఘం కోడిమాముల కృష్ణ చిన్నగారి బలరాం విశ్వబ్రాహ్మణ నాయకులు దేవరకొండ నరసింహా చారి పద్మశాలి సంఘం శ్యామల రవీందర్ నరేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ యాదగిరి యాదవ్ ఒగ్రె నరసింహా యాదవ్ రజక సంఘం నాయకులు సిరికొండ శివకుమార్ ముదికొండ వెంకటేష్ గౌడ సంఘం నుండి ఆర్జీపురం ఆంజనేయులు గౌడ్ నరేష్ గౌడ్ వడ్డెర సంఘం నుండి దేవరంగుల కవిత వడ్డరి యాదగిరి వంజరి కుల సంఘం నుండి సాల్వేరు ఉపేందర్ కాలియా నాగరాజ్ మరియు హౌసింగ్ బోర్డ్ సీనియర్ సిటిజన్ నాయకులు పాలడుగు శేఖర్ మెత్తింటి భాస్కర్ జిట్ట యాదిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి సంస్థను రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తా

### – తెలంగాణ రాష్ట్ర బిసి జాగృతి ఉపాధ్యక్షులు ఈగ సంతోష్ ముదిరాజ్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):–తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా తమకు నూతనంగా బాధ్యతలు తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అప్పజెప్పడంతో తాను తన వంతు బాధ్యతగా స్వీకరిస్తూ.. తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర జాగృతి..బిసి జాగృతి విభాగంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఈగ సంతోష్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఓ అతిథి గృహంలో "ఇండియన్ క్రానికల్ జిల్లా బ్యూరో ఇన్చార్జి తో" మాట్లాడుతూ తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లి యువతను మేలుకొలుపుతూ తెలంగాణ జాగృతి ఆశయ సిద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మను ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిపి లక్షలాది మంది మహిళలను చైతన్యపరిచి.. కనుమరుగుతున్న తెలంగాణ సంప్రదాయ పండుగలలో భాగంగా బతుకమ్మ పండుగను ఎంతో అభివృద్ధి చేసి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు ఒక ఘన కీర్తిని తీసుకొచ్చిన ఘనత ఆమెకే దక్కిందని చెప్పవచ్చున్నారు. తమ సంస్థ అధ్యక్షురాలు బతుకమ్మ పండుగనే కాకుండా తెలంగాణలో అన్ని కుల మతాలకు ఆజ్యం పోస్తూ అన్ని వర్గాలతో మమేకమై అభివృద్ధి చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఇక రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లి ప్రజా అభివృద్ధే తన ధ్యేయంగా పనిచేస్తూ జాగృతి సంస్థను ముందుకు తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేసేందుకు తాము కంకణ బుద్ధులమై ముందుకు వెళ్తామని తెలంగాణ బిసి జాగృతి విభాగంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఈగ సంతోష్ ముదిరాజ్ అన్నారు. తనకు తెలంగాణ జాగృతి సంస్థలో రాష్ట్ర నాయకులుగా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మరొక్కసారి ఈగ సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి సంస్థ నాయకులు శివ ప్రసాద్, ఉమేష్,శ్రీనివాస్, వెంకటేష్,నరసింహ, రాములు, ప్రవీణ్,రాజేందర్, కరుణాకర్, అవినాష్,అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.



## బోరబండ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

జూబ్లీహిల్స్ 06 అక్టోబర్( వాయిస్ టుడే) : మాగంటి సునీత తో అభివృద్ధి సాధ్యం అని బోరబండ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ ఎన్ ఆర్ ఆర్ పురం సైట్–5 లో డివిజన్ జనరల్ సెక్రటరీ ఫయాజ్ ఖాన్ ఆధ్వర్యంలో 120 మంది మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ నుండి జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ గారి పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని, నేడు కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు ఇబ్బందుకు పడుతున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏడుపాయల వద్ద వనమాత దుర్గామాత విగ్రహం నిమజ్జనం



కూకట్ పల్లి, అక్టోబర్ 6(వాయిస్ టుడే) కుకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో జనతా నగర్ లోని చిత్తరమ్మ నగర్ లో గాజుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారు నవరాత్రులు మహోత్సవంలో భక్తులచే నిత్య పూజలందుకుని నిమజ్జన చేశారు. ఈ సందర్భంగా మూసాపేట్ నుండి భక్తులు ఆటపాటలతో ఊరేగింపుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మెదక్ జిల్లా లోని ఏడుపాయల వనమాత దుర్గమ్మ వద్ద అమ్మవారిని గంగమ్మ ఒడిలో లో నిమజ్జన కార్యక్రమం ఘనంగా ముగించారు.

# ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతి ఇంటి నుంచి సంతకాల సేకరణ చేపట్టాలి

### పీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 6(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా పదవులు అలంకారం కాదని పార్టీ పటిష్టతకు శక్తి మేర కృషి చేయాలని టి పి సి సి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి ఇంటి నుంచి సంతకాల సేకరణ చేపట్టాలని కోరారు. సోమవారం పార్టీ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం రమేష్ బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులతో పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సహించే ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్త పైన ఉందన్నారు. వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని, అదేవిధంగా ప్రతి ఇంటి నుంచి సంతకం సేకరణ జరగాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని సీట్ ఎవరికి వచ్చినా అభ్యర్థి విజయానికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అద్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, మేకల రమేష్, సతీష్ గౌడ్ , మొయిజుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం నిర్వాసిత మున్నూరు కాపులకు అండగా ఉంటా...

**తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్.....**

**ఏపీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను కలుస్తా...**

**ఏడు మండలాలలో 25 వేల కుల బాంధవులకు న్యాయం చేయడమే లక్ష్యం..**

**విలీన మండలాలలో పర్యటనలో - దేవయ్య పటేల్, కొత్త లక్ష్మణ్ పటేల్**



హైదరాబాద్ (వాయిస్ టుడే): పోలవరం ప్రాజెక్టు కు జాతీయ హోదా దక్కింది.. 2027 నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. పోలవరం ముంపుతో సర్వం కోల్పోతున్నామంటూ తెలంగాణ రాష్ట్రం నుండి ఏపీ రాష్ట్రంలో విలీనమైన ఏడు మండలాలకు చెందిన పోలవరం నిర్వాసిత మున్నూరు కాపు కుల బాంధవులు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మరియు కొత్త లక్ష్మణ్ పటేల్ ల కు తమ సమస్యలను విన్నవించారు. ' మా ఊరు' మా ఇల్లు, తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు ... సర్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మునిగిపోతున్నాయని, గోదావరి వరదలు వచ్చినప్పుడు మెట్ట ప్రాంతాలకు వెళ్లి గుడారాలు వేసుకుని రోజుల తరబడి అన్న హారాలు లేక నిరీక్షించాల్సి వస్తుందని, చదువుకుంటున్న మా పిల్లలకు సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయడం లేదని, ఉన్నత చదువులు చదివిన విద్యావంతులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం నిర్మిస్తున్న పునరావాస కాలనీలలో కనీస సౌకర్యాలు లేక, పరిహారం అందక తమ భవిష్యత్తు అంధకారంగా మారిందని పోలవరం ప్రాజెక్టు వల్ల స్థానికులతో పాటు మేము కూడ వ్యవసాయం భూములు కోల్పోయి భూమిలేని వారైపోయమని అప్పుడెప్పుడో 15 సంవత్సరాల క్రితం లక్షపదిహేను వేలు ఇచ్చి ఇప్పటికి పునరావాసం కల్పించలేదని ప్రతీ సంత్సరం వరదలకు ముంపుమండలాల్లో ప్రతీ ఒక్కరు అనేక రాష్ట్ర వివరించారు. ఈసంవత్సరం అయితే వరదలు "ఏడు" ఎనిమిది" సార్లు వచ్చాయని తెలంగాణలో వున్నా మండలలను తీసుకోచ్చి ఆంధ్రలో కలపి మున్నూరు కాపులను గుర్తింపు లేకుండా అయిందని కుల దృవీకరణ పత్రాలు ఇచ్చినా! మున్నూరు కాపు (తెలంగాణ) అని పెట్టిస్తున్నారని దాని వాళ్ళ ఎలాంటి లబ్ది జరగడం లేదు అని కొండ దేవయ్య పటేల్, కొత్త లక్ష్మణ్ పటేల్ ల ముందు వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా భావిస్తున్న పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితులకు మాత్రం కన్నీటిని మిగులుస్తోంది అన్నారు. ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. ముఖ్యంగా ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని వందలాది గిరిజన గ్రామాలు నీట మునుగుతున్నాయని, తరతరాలుగా నివసించిన ఇళ్లను, జీవనాధారమైన వ్యవసాయ భూములను, పశుసంపదను వదిలి వెళ్లాల్సి రావడంతో వారి బతుకులు ఛిన్నాభిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నిర్వాసితుల కోసం పునరావాస కాలనీలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, అవి అసంపూర్తిగా ఉన్నాయని నిర్వాసితులు నిర్వాసిత కుటుంబాలు తన దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. అనేక కాలనీలలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, పాఠశాలలు, వైద్య సౌకర్యాలు వంటి మౌలిక వసతులు కల్పించకుంటే వారు అక్కడ ఎట్లా జీవనం సాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనేక కుటుంబాలకు ఇప్పటికీ నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదని తెలుస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలులో అధికారుల నిర్లక్ష్యం, జాప్యం వల్ల అర్హులైన నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, 18 ఏళ్లు నిండిన యువతకు ఇవ్వాల్సిన ప్యాకేజీపై కూడా స్పష్టత లేకపోవడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి, న్యాయం చేయాలని, హామీ ఇచ్చిన ప్రకారం పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి, పునరావాస కాలనీలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు...

**ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రిని కలుస్తా:**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన తెలంగాణ రాష్ట్రంలోని ఏడు విలీన మండలాలలో మున్నూరు కాపు కుల బంధువుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను త్వరలో కలుస్తానని కొండ దేవయ్య పటేల్ విలీన మండలాలలోని మున్నూరు కాపు కుల బాంధవులకు భరోసా కల్పించారు... విలీన మండలాలలో సుమారు 25 వేల మంది మున్నూరు కాపు జనాభా ఉన్నట్లు వారి ద్వారా తెలుసుకోవడం జరిగింది అన్నారు. విలీన మండలాలలోని మున్నూరు కాపు కుల బాంధవులకు కాపు కార్పొరేషన్ లో అవకాశం కల్పించడంతోపాటు, వారికి ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా ఏపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం లో చంద్రబాబు నాయుడుతో తనకు మంచి పరిచయాలు ఉన్నాయని, ప్రజారాజ్యం పార్టీలో పనిచేయడం జరిగిందన్నారు. విలీన మండలాల మున్నూరు కాపు కుల బంధువులకు మెరుగైన ఆర్ అండర్ ప్యాకేజ్ తో పాటు, పునరావస కేంద్రాలు, వ్యవసాయ సాగు కోసం 5 ఎకరాల సాగు భూమి, విద్యావంతులకు ఉపాధి ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పటేల్స్ అధ్యక్షుడిగా తాను సామాజిక స్పృహతో కాపు బిడ్డల సంక్షేమం కోసం దశాబ్ద కాలంగా పనిచేయడం జరుగుతుందన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కుల బంధువులు సంఖ్య తక్కువ ఉన్నారని ప్రభుత్వం చెబుతుండగా 60 లక్షలు ఉన్నట్లు తమ లెక్కలు చెబుతున్నాయని అన్నారు.. దేశవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు కుల బాంధవులను ఐక్యం చేయాలని మంచి ఉద్దేశంతో పూర్తి సభ్యత్వలే లక్ష్యంగా వారికి సభ్యత్వాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో దమ్మన్నగూడెం మండల అధ్యక్షులు సూరిబాబు, ఏడు మండలల కోర్డినేటర్ ప్రసాద్,ములకాల సాయికృష్ణ, కుకునూర్ మురళి, నాగరాజు, కర్నాటి ఏ మూలకాల కిషోర్, కమ్మచిచ్చు రాము,వడ్డీబోయిన కామేశ్వరావు,మాదిరెడ్డి ధర్మారావు, బత్తుల శ్రీను, రాజు, పరాంకుశం తదితరులు పాల్గొన్నారు.





## బస్తీలోని సమస్యలను సీఈఓకు వివరించిన జంపన ప్రతాప్

కంటోన్మెంట్: అక్టోబర్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ బోర్డు మూడవ వార్డు ఇదఘా అంబేద్కర్ నగర్ లో సమస్యలు పరిష్కరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో బస్తివాసులు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సీఈఓ మధుకర్ నాయక్ ను కలిసి విజ్ఞప్తి చేసారు. జంపన ప్రతాప్ సీఈఓ తో మాట్లాడుతూ..బస్తికి చెందిన ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ 25 లక్షల రూపాయలు కేటీయించారాని ఆ స్థలములో శిదిలావస్థలో ఉన్న సామూహిక మరుగుదొడ్లు తొలగించాలని సీఈఓ కు వివరించారు. కమ్యూనిటీ హాల్ తో పాటు రెండు టాయిలెట్లు కూడ నిర్మించనున్నట్లు జంపన ప్రతాప్ సీఈఓ మధుకర్ నాయక్ కు తెలిపారు . ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సీఈవో త్వరలో పనులన్నీ పూర్తి చేస్తామని బస్తీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని బస్తి వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఈఓ మధుకర్ నాయక్ మరియు జాయింట్ సీఈఓ ఆశీక్ హుస్సేన్.కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు దిల్ రాజు., ఇటుక గోపి, గిరి, ఆసఘూర్,. సాబెర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## చెడు వ్యసనాలకు యువత బానిస కాకుండా.. మంచి ప్రవర్తనతో ఆహ్లాదకరమైన జీవితాన్ని పొందాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ( వాయిస్ టుడే ప్రతినిధి ):- మత్తు పదార్థాలు,ఇతర దురువ్యసనాలను వదిలి ఆహ్లదకరమైన జీవితం ప్రారంభించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత సూచించారు. భువనగిరి పట్టణంలోని సంగన్నగూడెంలోని న్యూహోప్ అసోసియేషన్ డీ ఆడక్షన్ సెంటర్ లో సోమవారం న్యాయవిజ్ఞాన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలో అందిస్తున్న చికిత్సల గురించి నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. మరోసారి మత్తు జోలికి వెళ్ళకుండా స్వీయనియంత్రణ కల్గి ఉండాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయసేవలు పొందవచ్చునని కేంద్రంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతి శనివారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన విషయాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా న్యాయ సేవలు పొందచ్చులను వివరించారు. మానసిక వైద్యులు డాక్టర్ ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ వ్యసనాల వల్ల కలిగే మానిసక సమస్యలను అధిగమించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్రం డైరక్టర్ కోమలి, డాక్టర్ శశాంక్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెండ్ చైర్మెన్ జీజుల ధనశ్రీ కీ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 06బీ సికింద్రాబాద్ సిఖ్ విలేజ్ కిరణ్ ఎన్ క్లేవ్ లో సోమవారం ఆరెండ్ ఆన్ లైన్ ఫ్యాషన్ వస్త్ర వ్యాపార సముదాయ ప్రారంభోత్సవానికి తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర హాజరై నారు. ఈ సందర్భంగా ఆరెండ్ చైర్మెన్ జీజుల ధనశ్రీ గంగపుత్రకు పుష్పగుచ్ఛం అందించి అయన తన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ వియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన ఫ్యాషన్ వస్త్రలను అదిస్తూ జీజుల ధనశ్రీ గంగపుత్ర తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని మహిళా సాధికారత దిశగా ముందు అడుగు వేయాలంటూ కేంద్ర రాష్ట ప్రభుత్వాలు వ్యాపార రంగంలోకి వస్తున్న మహిళలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ ప్రభుత్వన్ని కోరారు.



## అగ్రహారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దొంగతనం

**విలువైన వెండి ఆభరణాలు ఎత్తుకు వెళ్ళిన దొంగలు**

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 6 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అర్ధరాత్రి దొంగతనం జరిగిందని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు నార్ల రాజేశం ఆవేదన వ్యక్తం చేస్తాడు. ఈ చోరీలో విలువైన వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకు వెళ్ళినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 06 : కాకతీయ మెగా టెక్స్టైల్స్ పనుల వేగవంతం తదితర విషయాలపై జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డి ఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి పాల్గొని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో గ్రీన్ కవరింగ్, ఆర్ ఓ బి పనులు, కూడా లేఅవుట్, డ్రానేజీ,ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అత్యాధునిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయుటకు ప్రణాళిక బద్దంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు , కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందని అన్నారు.

రోడ్ల, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హౌసింగ్ లేఅవుట్, స్కూల్ బిల్డింగ్స్, గ్రామపంచాయతీ, వెటర్నరీ ఆసుపత్రి, పబ్లిక్ హెల్త్ సెంటర్,వాటర్ సప్లై,పవర్ సప్లయ్, పనులు వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో 12 వేల ప్లాంటేషన్ 15 రోజుల్లో పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ జోనల్ మేనేషర్ స్వామి, కూడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి , ట్రాన్స్ కో ఎస్ .ఇ, ఇరిగేషన్ ఎస్. ఇ., ఇ ఇ., ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ.గౌతంరెడ్డి, మిషన్ భగీరథ ఈ మాణిక్యరావు, ఆర్ అండ్ బి డి ఇ దేవిక, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తహసిల్దార్ రాజకుమార్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 7 అక్టోబరు 2025

# పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం కొనసాగిద్దాం

## పేద మాదిగ విద్యార్థులకి ఆర్థిక సహాయం

### మహా ఆది సేవా సంస్థ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సీనపల్లి విజయకుమార్



హనుమకొండ, వాయిస్ టుడే: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ కొనసాగిద్దామని మహా ఆది సేవా సంస్థ ఉమ్మడి జిల్లా వరంగల్ ఇన్చార్జ్ సీనపల్లి విజయకుమార్ అన్నారు. మహా ఆది సేవ సమితి(మాస్)మాదిగ కులంలోని పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం చేయడంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బంజారా గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి స్రవంతి కి ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ

వైద్య కళాశాలలో MBBS కోర్స్‌లో అడ్మిషన్ పొందిన సందర్భంగా హాస్టల్ వసతి నిమిత్తం మాస్ (MASS) సంస్థ పెద్దలు MGM హాస్పిటల్‌లో అనేస్తిసియా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చిలుక మురళి, సీనపెల్లి విజయ్ కుమార్, డాక్టర్ సీనపెల్లి విక్రమ్ కుమార్, డాక్టర్ గుర్రం సునీల్ చంద్ర, డాక్టర్ ప్రసాద్, మామునూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఒంటెరు రమేష్ లు విద్యార్థి స్రవంతి తల్లి సమక్షంలో 20వేల రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా మాస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం మీద మాస్ సంస్థ గత 5సంవత్సరాలుగా మాదిగ కులానికి చెందిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో 204 మాదిగ విద్యార్థులకి ఇందులో 58 వైద్య విద్యార్థులకు సహాయం అందించడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 25 మంది వైద్య విద్యార్థులకి సహాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటివరకు మొత్తం 25లక్షల 78వేల 208 రూపాయల సహాయం చేసినట్లు తెలిపారు. ఆర్థిక వేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని మాదిగ కులంలో పుట్టి ఉన్నత విద్యాభ్యాసించి వివిధ హోదాలలో ఉద్యోగం చేస్తున్న అంబేద్కర్ వాదులు మాస్ లో సభ్యులుగా చేరి నెల నెల చందాలు వేసుకొని" మాస్ " రిజిస్టర్డ్ సంస్థ ద్వారా పేద పిల్లల చదువుకి అవసరమైన సహాయం చేయడం జరుగుతంది అని తెలియజేసారు. ఎవరైనా పేద మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

## ఫైనాన్స్ ఏజెన్సీ వేధింపులకు యువకుడు ఆత్మహత్య



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 6 : (జడ్చర్ల )నవాబ్ పేట మండల పరిధిలోని దొడ్డిపల్లి గ్రామానికి చెందిన సంపంగి శివకుమార్ 20 అనే యువకుడు తన ఇంటిలోనే ఊరి పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంపంగి పద్మమ్మ కు విష్ణు, శివకుమార్ ఇద్దరు కుమారులు కలరు. కొంతకాలం అప్పులు చేసి ఇంటిని నిర్మించుకున్నారు. ఆ తర్వాత శివకుమార్ తన తల్లి పద్మమ్మ పేరున జిల్లా కేంద్రంలోని ఓ ఆటో ఫైనాన్స్ కంపెనీలో అప్పు తీసుకుని ఓ బొలెరో వాహనం కొనుగోలు చేసి దానిపై డ్రైవర్ గా పనిచేస్తూ గ్రామంలోని జీవించేవాడు. పెద్ద కుమారుడు విష్ణు తన తల్లి పద్మమ్మ, భార్య పిల్లలను కొంతకాలం క్రితం వెంట తీసుకుని వెళ్లి షాద్ నగర్ లో కూలి పనులు చేసుకుంటూ అక్కడే నివాసం జీవనం కొనసాగిస్తున్నాడు అప్పుల భారం ఎక్కువ కావడం,ఆటో ఫైనాన్స్ మరియు బులోరా ఫైనాన్సర్ సంబంధించిన అప్పు తిరిగి సకల కాలంలో చెల్లించకపోతే చర్యలు తీసుకుంటామని తెలియజేయగా ఇంటి దగ్గర ఒంటరిగా ఉంటున్న విష్ణు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. అదే గ్రామానికి చెందిన సంపంగి వెంకటేష్ కు మృతుడు తల్లికి అన్నకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా ఇంటికి వచ్చి కుమారుడి మృతదేహాన్ని చూసిన తల్లి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని జరుపుతున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.



## లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ అక్టోబర్ 6 వాయిస్ టుడే ప్రతినిధి: లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. డిస్టిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో దాదాపు 60 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన 30 మందిని పాలమూరు కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వేలాదిమంది కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం తో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ళ పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డివి చారి, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి స్టూడెంట్ బ్యాంక్ త్రైమాసిక నివేదిక విడుదల




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-06 వాయిస్ టుడే: ఒక్కో వాన చినుకు కలసి నదులై పారినట్టు , ఒక్కో రూపాయి పోగేసి ఏకంగా యాభై వేల రూపాయలు జమ చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్రెపల్లి విద్యార్థులు స్టూడెంట్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి పేరిట స్టూడెంట్ బ్యాంకు ఏర్పాటు చేసుకొని ఏకంగా యాభై రెండు వేల తొమ్మిది వందల ఎనిమిది రూపాయలు కేవలం మూడు నెలల్లోనే జమ చేశారు.వివరాల్లోకి వెళితే జూలై పంతొమ్మిదవ తేదీన స్టూడెంట్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి పేరిట ఏర్పడిన బ్యాంకు కేవలం మూడు నెలల వ్యవధిలో సుమారు నూట నలభై మంది ఖాతాదారులతో పదిమంది బ్యాంకు సిబ్బందితో ఏర్పడిన ఈ స్టూడెంట్ బ్యాంకు ప్రతినెల ప్రతి మూడు నెలలకు తన రిపోర్టును బ్యాంకు బ్యాలెన్స్ షీటును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి కవిత అందిస్తున్నారు.జులై నుండి సెప్టెంబర్ మొదటి త్రైమాసికముల భాగంగా తన రిపోర్టులో ఈ వివరాలను వెల్లడించింది.ఈ బ్యాంకు పూర్తిగా విద్యార్థులచే నడపబడుతుందని సేవింగ్ విత్ డ్రా అకౌంటింగ్ ఆడిటింగ్ అంతా విద్యార్థులే నిర్వహిస్తున్నారని ,కేవలం మూడు నెలల్లోనే సుమారు యాభై వేల పై చిలుకు పైకం జమ చేయడం చాలా సంతోషంగా ఉందని బ్యాంక్ వ్యవహారాల అవగాహన పొదుపు చర్యల పట్ల విద్యార్థులు అవగాహన కలిగిస్తున్నామని బ్యాంక్ గైడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సోషల్ వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర మున్సిపల్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-06 వాయిస్ టుడే: తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభల పోస్టర్ సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అక్టోబర్ పద్నాలుగు పదిహేను తేదీలలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో జరుగుతున్నాయని, మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని రెండవ రోజు ప్రతినిధుల సభ ఉంటుందని, ఈ మహాసభల్లో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, కనీస వేతనం ఇరవై ఆరు వేల సాధన, పర్మినెంట్, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేస్తారన్నారు. మున్సిపల్ కార్మికుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ మహాసభల్లో పెద్దపల్లి జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాక మహేష్, సుల్తానాబాద్ మండల సిఐటియు కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, సుల్తానాబాద్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు న్యాతరి రమేష్, నాయకులు మల్లేష్, లక్ష్మి, రామ్మూర్తి, శ్రీనివాస్, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## గణేష్ చదువు బాధ్యత కేటీఆర్‌దే..

### కేటీఆర్ మనసున్న నేత

### మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

### గణేష్‌కు 1లక్ష 50వేల రూపాయల అర్థికసాయం అందజేత

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ పెద్దమ్మగడ్డకు చెందిన ఆర్ముళ్ల గణేష్ అనే పేద విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించగా అతని చదువుకు అయ్యే పూర్తి ఖర్చును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) తరపున అందిస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు లేని ప్రతిభావంతుడైన గణేష్ కు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ కేటీఆర్ కు ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి అందగా ఆయన వెంటనే స్పందించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణేష్ కు ఆర్థిక సాయం అందించారు. కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఈ విద్యా సంవత్సరానికి అవసరమయ్యే 1లక్ష 50వేల రూపాయలను వినయ్ భాస్కర్ సోమవారం గణేష్ కు అతని మామ దేవదాసు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఆర్ముళ్ల గణేష్ ఎంబీబీఎస్ చదివేందుకు అయ్యే పూర్తి ఖర్చును బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ అందిస్తారని భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు. ఇప్పటికే గణేష్ సీటు సాధించిన ప్రతిమ రిలీఫ్ మెడికల్ కాలేజీకి స్వయంగా వెళ్లి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. కేటీఆర్ ను మనసున్న నేతగా వినయ్ భాస్కర్ అభివర్ణించారు. విద్య, వైద్యం కోసం సాయం అవసరమైన వేలాది మందికి ఆయన తోడుగా నిలిచారని వినయ్ భాస్కర్ తెలిపారు. అంతకుముందు ఉద్యమనేత కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు విద్య, వైద్యం అందించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్నదాతలు, నేతన్నల ఆత్మహత్యలను కేసీఆర్ పాలనలో అరికట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం గణేష్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ పరిస్థితిని కేటీఆర్ కు తెలియజేసిన జర్నలిస్ట్ బొలెపాక రాజేష్, గణేష్ మామ దేవదాసు, పాస్టర్ స్వామి దాసు, దామెర అక్షయ్ లకు వినయ్ భాస్కర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## లే అవుట్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఆపాలి

### ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి: సోమిశెట్టి దశరథం

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా : అక్టోబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యానగర్ నుండి తాడూరు వెళ్లే దారిలో సర్వేనెంబర్ 526 లో 1984 అప్పటి సిరిసిల్ల గ్రామపంచాయతీ పరిధిలో రేపాక నరసయ్య , అతని సోదరులు తమ ఆరు ఎకరాల 21 గుంటల స్థలాన్ని లేఅవుట్ వెంచర్ గా చేసి అప్పటి గ్రామ పంచాయతీకి లేఔట్ స్థలాన్ని వదిలి విద్యానగర్ నుండి తాడూరు వెళ్లే దారిని 33.6 ఫీట్ల రోడ్డును లే అవుట్ రోడ్డు గా వదిలినారు. ఇట్టి వెంచర్లోని రోడ్లను కబ్జా చేస్తూ తాడూరు రోడ్డు కు అడ్డంగా బిల్డింగ్ కడుతున్నారని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేయగా, ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేయకపోవడంతో నేటి రోజు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపి మున్సిపల్ కమిషనర్ గారికి మరొకసారి ఫిర్యాదు చేయడం జరిగింది. సిరిసిల్ల కొత్తచెరువు నాలాల ఆక్రమణపై శాంతినగర్ రోడ్డమ్ ఆక్రమణల పై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని కొత్తచెరువు నాలాలు కాపాడాలని, తద్వారా వర్షాలు పడ్డప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం ,తడుక రాములు, గుజ్జ దేవదాస్, సత్తయ్య ,శ్రీధర్లు పాల్గొన్నారు.




## ఎన్నికల నిర్వహణకు శిక్షణ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 6: ఎంపీటీసీ జెడ్పిటిసి రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం జడ్.పి.హెచ్.ఎస్ ఆనందఖని స్కూల్ నందు ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ టి , టిఓటి బృందాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్ పాల్గొని కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణకు ముఖ్యమైన సూచనలు తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులు ఎన్నికల కమిషనర్ నియో నిబంధనలను అనుసరించి మాత్రమే విధులు నిర్వహించాలని ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టి ఓ టి52. ఎఫ్ ఎస్57 ఎస్ ఎస్ టి 38 హాజరైన వారు ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ సాయికృష్ణ శిక్షణకు హాజరైన , 52 మంది టి ఓ టిలు, 57మంది ఎఫ్ ఎస్ టి లకు, 38 మంది ఎస్ ఎస్ టి లకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) విద్యా చందన, జిల్లా అదనపు ఎన్నికల అధికారి ( ఎంపీటీసీ / జెడ్పిటిసి ) జిల్లా ప్రజా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య కార్యనిర్వాహణాధికారి బి.నాగలక్ష్మి , ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి కె. చంద్రశేఖర్ మాస్టర్ ట్రైనీస్ సాయికృష్ణ పాల్గొన్నారు.

# బిజెపికి వ్యతిరేకంగా కలిసొచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన

### రాజకీయ విధానానికి లోబడే స్థానిక ఎన్నికల పొత్తులు

### బలమైన స్థానాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ

### విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 6: బిజెపికి వ్యతిరేకంగా కలిసివచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వెల్లడించారు. స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ కూడా గందరగోళానికి దారితీసిందని ఆరోపించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలకు ఒకే షెడ్యూల్ ఇవ్వడం వలన గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని దీనిపై పునరాలోచించి ఒక ఎన్నిక పూర్తయిన తర్వాత మరొక ఎన్నికకు వెళ్లాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెళ్ళడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

బీజేపీనీ ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు.బీజేపీ తో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు.భద్రాద్రి జిల్లాలో తాము 120 సర్పంచ్, 80 ఎంపీటీసీ, 8 ఎంపీపీ, 6 జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటున్నామని ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని, లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలియజేశారు. గతంలో సిపిఎం గెలిచిన స్తానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని ఆయన తెలియజేశారు. సిపిఎం అభ్యర్థులు గెలిచిన చోట సుపరిపాలన గ్రామాభివృద్ధి లక్ష్యంగా పరిపాలన ఉంటుందని అది సిపిఎం గెలిచిన చోట నిరూపించామని ఆయన తెలియజేశారు.స్తానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## న్యాయ సహాయ క్లినిక్ ప్రారంభం

**జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, సిరిసిల్ల**

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 6 : రాజన్న సిరిసిల్ల జిల్లా లో న్యాయ సహాయ క్లినిక్‌ను డి-అడిక్షన్/రిహాబిలిటేషన్ సెంటర్, బస్తీ ఆసుపత్రి, రాజీవ్ నగర్, సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ , మాట్లాడుతూ గౌరవ సభ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ గారి ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.పి.నీరజ , మార్గదర్శకత్వంలో, DM&HO శ్రీమతి.రజిత సమన్వయంతో , పోలీస్ సూపరింటెండెంట్ గీతే మహేష్ బాబాసాహెబ్ అనుమతి తో న్యాయ సహాయ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో చింతోజు భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు, .ప్రవీణ్, మానసిక వైద్య నిపుణులు, . మణివర్మ, మెడికల్ ఆఫీసర్, . స్వాతి, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## వేములవాడ రెండవ బైపాస్ రోడ్‌లో కొండచిలువ ప్రత్యక్షం

**సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు**

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా:అక్టోబర్ 6 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు ధోబి ఘాట్ ఆహా హోటల్ ప్రక్కన సోమవారం సాయంత్రం కొండచిలువ ప్రత్యక్షమైంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మూలవాగు నుండి కొండచిలువ రోడ్డు వైపు వస్తుండగా స్థానికులు గుర్తించినట్లు తెలిపారు. కొండచిలువ కనబడడంతో రోడ్డున వెళ్లే ప్రజలు వాహనదారులు పెద్ద ఎత్తున గూమిగూడారు. సంఘటన స్థలానికి పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు చేరుకొని సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి, కొండచిలువ ను సురక్షిత ప్రాంతానికి చేరవేశారు.

## శంభు లింగేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి ఉత్సవాలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-06 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలో శంభు లింగేశ్వర స్వామి దేవాలయం లో మహా శివరాత్రి వేడుకలను, దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు కష్టాలు తొలగి రైతులు అభివృద్ధి బాటలో నడవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ దేవాలయ కమిటీ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, శంభు లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ లు కనుకుంట్ల ప్రమీల, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, పురం దిలీప్ కుమార్, పురం హరికిషన్, మేకల రాజయ్య, వేగోళం అనిల్ గౌడ్, గడ్డం అంజి, వేగోళం సుమన్, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

మందమర్రి అక్టోబర్ 6 (వాయిస్ టుడే): నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి మృతదేహం సారంగపల్లి అటవీ ప్రాంతంలో లభ్యమైంది. ఈ ఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణంలోని అబ్రహం నగర్ కు చెందిన ఎల్పుల ఎల్లయ్య (80) మేకలను మేపేందుకు ఇంటి నుండి సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో అతడి కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు గాలించగా, సోమవారం సారంగపల్లి గ్రామానికి చెందిన కొందరు గొర్రెల కాపర్లు అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్ రామకృష్ణాపూర్ ఎస్.ఐ జి.రాజశేఖర్ లు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మృతదేహం తప్పిపోయిన ఎల్లయ్యదిగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్, ప్రభుత్వం పై కాంగ్రెస్ విమర్శలు.. రేషన్ కార్డు, ఇండ్లు ఇవ్వలేదని ఆరోపణ



వాయిస్ టుడే :రాజన్న సిరిసిల్ల జిల్లా :అక్టోబర్ 6 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి మండలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా ప్రజలకు ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటి ఇంటికి, గడపగడపకు, ప్రజలందరికీ క్లుప్తంగా వివరించాలని, అన్నారు, కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, మాజీ సర్పంచులు, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిపై కేంద్ర ప్రభారి అధికారిసోలామన్ అరోకియా రాజ్ సమీక్షా సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 6: ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు స్థితిని సమీక్షించడానికి, కేంద్రప్రభారి అధికారి సోలామన్ అరోకియా రాజ్ , అదనపు కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల శాఖ, సోమవారం జిల్లా పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జిల్లా ప్రధాన కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ, మహిళా ఇతర అభివృద్ధి సంబంధిత కేంద్రాలను పరిశీలించిన తర్వాత, ఐడిఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. విద్యా రంగంలో ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు పర్యవేక్షణతో అందించడం, పాఠశాలల్లో ఔషధ మొక్కల పెంపకం, విద్యా ప్రమాణాలను పెంపొందించే చర్యలు చేపట్టడం వంటి విషయాలను కలెక్టర్ వివరించారు.

ఆరోగ్య రంగంలో తల్లి-పిల్లల ఆరోగ్యం, నూతన బ్లడ్ బ్యాంకుల స్థాపన, ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మేళవించిన వైద్య సేవల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో మునగా, వెదురు అజోల్ల, పుట్టగొడుగుల సాగు, చేపల పెంపకం యూనిట్లు, బయోచార్ తయారీ ఫామ్ పౌండ్ల నిర్మాణం వంటి పథకాల అమలు, అశ్వరావుపేటలో జీవ వనరుల కేంద్రం ఏర్పాటు మహిళా సంఘాల అభివృద్ధికి కల్పిస్తున్న సదుపాయాలపై స్పష్టంగా వివరించారు. సమావేశంలో కేంద్రప్రభారి అధికారి సోలామన్ ఆరోకియా రాజ్ మాట్లాడుతూ ప్రతి శాఖ నిరంతరం పర్యవేక్షణ, సమగ్ర సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒక ఆకాంక్షిత జిల్లా కాబట్టి, ప్రతి అభివృద్ధి సూచికపై సమగ్ర దృష్టి పెట్టి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా కార్యాచరణ కొనసాగించాల్సినదని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌ను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-06 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గజభీంకర్ పవన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కు శాలువా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పండుగలు వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా వసతులు కల్పించి పండుగలను విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ సిబ్బందికి బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, పట్టణ కార్యదర్శి వేముల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పనుగట్ల శేఖర్ మాస్టర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

వాయిస్ టుడే :రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 6 బీ రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్, బి, గీతే, తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించారు. బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరగా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు



వాయిస్ టుడే :రాజన్న సిరిసిల్ల జిల్లా :అక్టోబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న కారం శ్యాం కుమార్, రేసు అక్షయ్ అనే ఇద్దరినీ ఎస్సై రాహుల్ రెడ్డి అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 160 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాదులో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎల్లారెడ్డిపేటలో అధిక ధరకు విక్రయించేందుకు వచ్చినట్లు విచారణ తేలింది. నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

## రాజన్న సేవలో ఇంటర్నేషనల్ హాకీ ప్లేయర్ సౌందర్య



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 6 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దక్షిణ కాశి గా పేరు పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి యొండల సౌందర్య సోమవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదేళ్ల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. దర్శనం బాగా జరిగిందని ఆలయ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబంతో కలిసి కోడి ముక్కులు చెల్లించుకున్నట్టు తెలిపారు.




## వైద్యం వికటించి చిన్నారి మృతి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 6 : జడ్చర్ల మండల పరిధిలోని లింగంపేట గ్రామంలో ఓ ఆర్ ఎం పి వచ్చిరాని వైద్యం తో బాలుడి ప్రాణం బలి తీసిన ఆర్ఎంపీ డాక్టర్ లింగంపేట గ్రామానికి దగ్గరలో ఉన్న కురవపల్లి గ్రామానికి చెందిన తండ్రి కురుమయ్య మాధవి దంపతుల చిన్న కుమారుడు వరుణ్ తేజ్ బాలుడికి 11 సంవత్సరాలు ఆదివారం జ్వరం వచ్చిందని లింగంపేట గ్రామంలో గల ఆర్.ఎం.పి డాక్టర్ శ్రీశైలం దగ్గరికి ఆదివారం సాయంత్రం తల్లిదండ్రులు తీసుకెళ్లారు.ఆర్.ఎం.పి వచ్చిరాని వైద్యంతో బాలుడిని పరీక్షించి నరాలకు ఇంజక్షన్ ఇచ్చాడని అన్నారు తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లిదండ్రులు బాలుడిని ఇంటికి తీసుకెళ్లారు. ఇంతలో బాలుడు అయోమయం స్థితిలో పడడం గమనించిన తల్లిదండ్రులు వెంటనే జడ్చర్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లారు అప్పటికే బాలుడి పరిస్థితి విషమించడంతో మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. అక్కడ డాక్టర్ బాలుడు ని పరిశీలించి తల్లిదండ్రులను అడగగా ఇలా జరిగింది అని చెప్పడంతో ప్రభుత్వ డాక్టర్ లింగంపేట్ ఆర్ఎంపి కి ఫోన్ చేసి మీరు ఏం ఇంజక్షన్ ఇచ్చారు. అని ఆరా తీశారు బాలుడి కి ఇంజక్షన్ బ్రెయిన్ ఎఫెక్ట్ అయిందని మెరుగైన చికిత్స కొరకు వెంటనే హైదరాబాద్ నీలోఫర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. వెంటనే బాలుడి ని చికిత్స నిమిత్తం కొరకు హైదరాబాద్ తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలోనే బాలుడు మృతి చెందాడు సోమవారం ఉదయం బాలుడి మృతదేహంతో లింగంపేటలో ని ఆర్.ఎం.పి ఇంటి ముందు కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు ఆర్.ఎం.పి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**లబ్ధిదారుడి ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్**



కరీంనగర్,అక్టోబర్ 06(వాయిస్ టుడే): అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.రేకుర్తిలోని లక్ష్మి నరసింహ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు మహమ్మద్ అబ్దుల్లా ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని రానివారు ఎవ్వరు ఆందోళన చెందవద్దని రెండో విడతలో అవకాశం వస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.భూమి లేని నిరుపేదలకు గాంధీ నగర్ లోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి చేసి కొంతమందికైనా ఇచ్చి ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు.నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు మొదలు పెట్టిన మహమ్మద్ అబ్దుల్లాకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆస్తాపురం రమేష్,ఎండి చాంద్, ఊరడి లత,అస్తపురం తిరుమల, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పర్వతం మల్లేశం,ఆవూరి లత, వారాల నర్సింగం,లక్కెపెల్లి మల్లేశం,మ్యాక శ్రీనివాస్, దుబ్బుల రాజయ్య పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 7 అక్టోబరు 2025

# ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు







వీణవంక అక్టోబర్ 6 (వాయిస్ టుడే): స్థానిక సంస్థల నోటిఫికేషన్ దగ్గరికొస్తున్న కొద్దీ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తుంది. ఓ వైపు ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేస్తూనే,క్యాడర్ లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామం నుండి బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు మాట్లాడుతూ%% కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు,రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్షన్ ప్రొసీడింగ్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు

హుజురాబాద్ అక్టోబర్ 6 (వాయిస్ టుడే): గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా పూర్తి చేయడానికి అవసరమైన సన్నాహాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రొసీడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం రైతు వేదిక, కేసీ క్యాంప్ లలో నిర్వహించారు. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో కీలకంగా పని చేయనున్న అధికారులకు ఎన్నికల నియమాలు, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు మరియు ఇతర ముఖ్య అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యమని ట్రైనర్ టీ మాధవరావు తెలియజేశారు. అదేవిధంగా మాధవరావు మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎదురయ్యే సవాలను ఎలా ఎదుర్కోవాలి, బ్యాలెట్ బాక్స్ నిర్వహణ, బ్యాలెట్ పేపర్ జారీ చేయడం వంటి అంశాలపై అధికారులకు సమగ్రంగా వివరించారు. ఈ కీలకమైన శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి ఎంపిడిఓ, మండల పంచాయతీ అధికారి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వీరంతా శిక్షణలో పాల్గొని ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల ప్రక్రియ పట్ల పూర్తి అవగాహనతో పనిచేసి విజయవంతంగా పోలింగ్ నిర్వహించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులను సూచించారు.




## జిల్లా ప్రధాన ఆస్పత్రిలో న్యాయ సహాయ కేంద్రం

కరీంనగర్,అక్టోబర్ 06 (వాయిస్ టుడే):జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ప్రవేశపెట్టిన మాదకద్రవ్యాల అవగాహన మరియు వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ కే వెంకటేష్,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో న్యాయ సహాయ కేంద్రంను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మాదకద్రవ్యాల బాధితులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయ సహాయమైన అందించడానికి ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు.ఈ న్యాయ సహాయ కేంద్రంలో ఎటువంటి న్యాయ సలహా అయినా లేదా న్యాయ సహాయమైనా అందించడానికి ఒక న్యాయవాదిని మరియు ఒక పారా లీగల్ వాలంటీర్ ను నియమించినట్టు తెలియజేశారు.మద్యానికి మరియు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు అని, మద్యానికి బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని ఆసుపత్రికి వచ్చిన రోగులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వీరారెడ్డి,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్, మానసిక రోగుల విభాగ అధిపతి అజయ్ కుమార్ మరియువైద్యులు పాల్గొన్నారు.

## సిఇఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకోండి: పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్




జమ్మికుంట అక్టోబర్ 6 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల పరిధిలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాసపల్లి సుమన్, తండ్రి ఓదెలు అను అతడు తన మొబైల్ ను విలాసాగర్ నందు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నీ సంప్రదించగా పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్ ఫిర్యాదు దారునీ ఫోన్ యొక్క ఐఎంఈ నంబర్ ద్వారా సిఇఐఆర్ పోర్టల్ లో మొబైల్ ని పట్టుకొని బాధితులకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్స్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేపించుకోవాలని, తద్వారా మొబైల్ ఫోన్ త్వరగా దొరికే అవకాశం ఉందని సూచించారు.

## గ్రూప్ 2 ఫలితాలలో ఎంపిఓ ఉద్యోగం సాధించిన అమ్మాయిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



రామడుగు,అక్టోబర్ 06(వాయిస్ టుడే): చొప్పదండి నియోజక వర్గం రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన బందారపు తిరుపతి గౌడ్ కుమార్తె బందారపు ఆమని గ్రూప్ 2 ఫలితాలలో ఎంపిఓ గా ఉద్యోగం సాధించారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆ అమ్మాయికి ఇంటికి వెళ్ళి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాత పరీక్షలు

**– బహుమతులు అందజేసిన మండల విద్యాధికారిని హేమలత**



జమ్మికుంట అక్టోబర్ 6 (వాయిస్ టుడే): హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు ) లో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో చేతి రాత పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి పది మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డు ఉపాధ్యాయులు) శంకరనారాయణ డిక్షనరీ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు, మండల విద్యాధికారినీ హేమలత చేతులమీదుగా అందించారు. సెల్ ఫోన్ ల వాడకం పెరగడం తో చేతిరాత తగ్గుతున్నది అని, చేతి రాత తో పోటీతత్వం, నైపుణ్యం పెరుగుతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# కమలాపూర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

**హుజురాబాద్ నియోజకవర్గంలో అత్యధిక సీట్లు గెలిపించి కేసీఆర్‌కి కానుక ఇస్తాం**

**నాకోసం కష్టపడ్డారు.. ఇప్పుడు మీకోసం కష్టపడతా”**

**యూరియా అందించని ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కు లేదు : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





హుజురాబాద్ అక్టోబర్ 6 (వాయిస్ టుడే): అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకోసం కష్టపడి గెలిపించిన కార్యకర్తలు, నాయకులకు ఇప్పుడు తాను అండగా నిలబడి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించేందుకు కష్టపడతానని హామీ ఇచ్చారు హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి. సోమవారం కమలాపూర్ పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ు.. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ వందల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. రైతులు యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతుండగా, యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కే లేదని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై, వారి విశ్వాసం గెలుచుకున్న వారికి మాత్రమే టికెట్లు కేటాయిస్తామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగానే ఉందని, హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక సీట్లు గెలిపించి కేసీఆర్ కి కానుకగా అందిస్తామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో వర్గ రాజకీయాలు ముదిరిపోయాయని, కానీ బీఆర్ఎస్‌లో మాత్రం ఒక్కటే వర్గం ు “కేసీఆర్ వర్గం” అని స్పష్టం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అదే సమయంలో, ఉప్పల్ గ్రామం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పూర్తిచేసినా, మధ్యలో కేంద్ర ప్రభుత్వం పనులు నిలిపివేసిందని విమర్శించారు. ప్రస్తుత రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీలు లక్ష్మణరావు, నవీన్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రావు, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణ చైతన్య, సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్కతో మహిళా శక్తి పథకం చీరల తయారీ పరిశీలన

రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకట్రావు నగర్ లో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద చీరల తయారీని మంత్రి సీతక్క సోమవారం పరిశీలించారు. చేనేత కార్మికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కోట్లాది మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## జాగృతిలో నాయకుల చేరికలు

**సమస్యలు లేని సామజిక తెలంగాణ సాధన నే కవిత లక్ష్యం గుంజపడుగు హరిప్రసాద్**

కరీంనగర్,అక్టోబర్ 06(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతిలో బిసి కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, కోత్వాల అంజనేయులును జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువ కప్పి జాగృతి లోకి అహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడం జరుగుతుందని మన సంస్కృతి, సంప్రదాయాలు,మన అస్తిత్వాన్ని కాపాడటం కోసం నిరంతరం జాగృతి కృషి చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు సేవా చేయటమే లక్ష్యంగా కవిత జాగృతిని స్థాపించిందని ఇప్పుడు జాగృతిని మరియు అనుబంధ సంఘాలను బలోపేతం చెయ్యాటమే లక్ష్యంగా పని చేస్తాం అన్నారు.42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు జరపాలి కోర్టు బిల్ ను కొట్టివేస్తే మా దగ్గర ప్లాన్ బి సిద్ధంగా ఉంది అని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ విషయంలో మోసం చేస్తే ప్రజలు కూడ కాంగ్రెస్ పార్టీని కతంచేసే చేసే ప్లాన్ తోనే ఉన్నారు.తెలంగాణ ప్రజలు కవిత నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఇప్పుడు అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. సమస్యలు లేని సామాజిక తెలంగాణను సాధించాటమే కవిత లక్ష్యం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



## పట్టణంలోని డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలి

**మాజీ మేయర్ సునీల్ రావు**

కరీంనగర్,అక్టోబర్ 06(వాయిస్ టుడే): కరీంనగర్ భగత్ నగర్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆ ప్రాంతం ప్రజలు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలుపగా వెంటనే వారు స్పందించి ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి,మున్సిపల్ అధికారులతో మాట్లాడి దగ్గరుండి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ ఇబ్బందులు ఉన్నాయని అధికారులు వాటిని గుర్తించి మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని లేదంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కావున తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డిపిఆర్

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**



కరీంనగర్,అక్టోబర్ (వాయిస్ టుడే):తెలంగాణ రవాణా మరియు రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ఆధ్వర్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు .మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలో విజన్ 2047లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుండి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కారిడార్ అభివృద్ధికై డిపిఆర్ తయారీ కోసం అసిఫాబాద్,మంచిర్యాల, జగిత్యాల,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కరీంనగర్ జిల్లాలోని గంగాధర, రామడుగు,కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఈ కారిడార్ వెళ్తున్నందున భూ సేకరణ, పరిహారం తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో మహేశ్వర్,అధికారులు పాల్గొన్నారు.